న్యాల్‌కల్‌లో జాతర ఉత్సవాలు షురూ

ఫీర్‌గైబ్ సాహెబ్ జాతర ఉత్సవాలను ప్రారంభిస్తున్న దృశ్యం

న్యాల్‌కల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: న్యాల్‌కల్ గ్రామ శివారులోని ఉర్సే షరీఫ్ హజ్రత్ పీర్‌గైబ్ సాహెబ్ ఖిల్లా జాతర ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. కొండగట్టుపై కొలువున్న దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసి జాతర ఉత్సవాలను ప్రారంభించారు. వారం రోజుల పాటు జరగే జాతర ఉత్సవాలకు జిల్లాతో పాటు హైద్రాబాద్, కర్నాటక ప్రాంతాల నుంచి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి దర్గాను దర్శించుకుంటారు. జాతరలోఉ వేలాదిగా వ్యాసార సముదాయాలను ఏర్పాటు చేస్తారు. జాతరలో వ్యవసాయం తోపాటు వంట సమాగ్రిలు, తినబండారాలు దుకాణాలను ఏర్పాట్లు చేశారు.

టోల్ ప్లాజా సాకుతో ఆర్టీసీ చార్జీల పెంపు

లబోదిబోమంటున్న ప్రయాణికులు

పుల్కల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: ఉమ్మడి పుల్కల్ మండలంలోని చౌటకూరు మండలంలోని టారార్జన్‌పల్లి వద్ద ఏర్పాటు చేసిన టోల్ ప్లాజా ఏర్పాటుతో ఆర్టీసి చార్జీలు పెంచేశారు. ఆర్టీసి బస్సుల్లో ప్రయా ణించే ప్రతి ప్రయాణీకుడి నుంచి ఆర్టీసి అధనంగా టికెట్ ధరను వసూలు చేస్తున్నారని ప్రయాణీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత వరకు పుల్కల్ నుంచి సంగారెడ్డి వరకు ఆర్టీసి బస్సుల్లో 30 రూపాయల చార్జీలను వసూలు చేసేవారని, టోల్ గేట్ ఏర్పాటుతో పుల్కల్ నుంచి సంగారెడ్డి వరకు 10 రూపాయలను అధనంగా వసూలు చేస్తూ టికెట్ ధరను ఏకంగా 40 రూపాయలకు పెంచారని ప్రయాణీకులు లబోదిబోమంటున్నారు. ఆర్టీసి బస్సులో ప్రయాణించేందివ పేదలని ప్రత్యే కంగా చెప్పాల్సిన పనిలేదు. పేదల నుంచి ఏకంగా ఒక మారు ప్రయాణిస్తేనే 10 రూపాయలు వసూలు చేయడం ఏమిటని ప్రయాణీకులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం పెంచిన టికెట్ ధరలను తగ్గిం చాలని డిమాండ్ చేస్తున్నారు.

వనదుర్గా ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీల దృశ్యం

జాతర ఏర్పాట్ల పరిశీలన

పాపన్నపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: ఏడుపాయల్లో మహాశివరాత్రి పర్వదినాల్లో కొనసాగే జాతర ఉత్సవాలు విజయవంతంగా కొనసాగేలా కొనసాగుతున్న ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షీషా, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, రమేశ్, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరకు సదూర ప్రాం తాల నుంచి వేల సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, పార్కింగ్ సమస్య ఉత్పన్నమయితే రోడ్ జాం అవుతుందని, ఫలితంగా భక్తులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని గుర్తు చేశారు. బస్సుల్లో వచ్చే భక్తులకు ఆలయ వరకు మిని బస్సులు, ఆటో సౌకర్యాలు కల్పించాలని వివరించారు. భక్తుల కొరకు షామియానాలు, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు, మూత్రశాలలు ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు వచ్చు రహదారులు విద్యుత్ లైట్ల వెలుగులతో విరజిమ్మేలా ఉండాలన్నారు.

ఆలయంలో అధికారుల ప్రత్యేక పూజలు

జాతర ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అధికారులకు ఆశీర్వచాలను చేసి తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, ఇఓ సార శ్రీనివాస్‌లు అధికారులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ సాయిరాం, నీటి పారుదల శాఖ ఈఈ శ్రీనివాస్, డిపిఓ సాయిబాబా, పంచాయితీరాజ్ డీఈ పాండురంగారెడ్డి, త్రాగునీటి శాఖ డీఈ కమలాకర్, తహసీల్దార్ మహేందర్, చంద్రశేఖర్, ధర్మకర్తలు వెంకటేవం, యాదయ్య, బాగారెడ్డి, పెంటయ్య, మనోహర్, మోహన్‌రావు, సాయిలు, డిఎస్పీ సైదులు, రూరల్ సిఐ విజయ్, పాపన్నపేట ఎస్ఐ విజయ్‌కుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సుగుణాకర్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేస్తున్న ఎక్బాల్, రాచర్ల నరేష్

క్రీడలతో మానసిక ఉల్లాసం

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త): క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని, శారీరక దారుఢ్యతను పొందవచ్చని జగదేవ్‌పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్‌లు అన్నారు. శుక్రవారం జగదేవ్‌పూర్ మండలకేంద్రంలో కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి కెసిఆర్ క్రికెట్ టోర్నీలో పాల్గొనే చాట్లపల్లి క్రీడాకారులకు స్థానిక సర్పంచ్ రాచర్ల నరేష్ సొంత ఖర్చులతో క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలపై దృష్టి మళ్ళించేందుకు రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడాకారులకు ప్రోత్సాహకంగా క్రీడా దుస్తులను పంపిణీ చేసి వారికి అండగా నిలుస్తున్నామన్నారు. ఈ క్రికెట్ టోర్నీలో శుక్రవారం చాట్లపల్లి, గొల్లపల్లి గ్రామాల జట్లు పోటీ పడగా చాట్లపల్లి గ్రామ జట్టు 4 వికెట్ల తేడాతో విజయం సాధించగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా గడ్డం సుగుణాకర్ ఎంపిక కావడంతో అతనికి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మాసూరి కావ్య దర్గయ్య, జగదేవ్‌పూర్ వార్డు సభ్యులు కొంపల్లి మహేష్, లింగారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ నర్సాలు, క్రీడాకారులు ఎన్.బాలకృష్ణరెడ్డి, చంద్రశేఖర్‌ముదిరాజ్, శ్రీకాంత్‌ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్, కొండ స్వామి, సుధాకర్, శ్రీనుముదిరాజ్, శ్రీకాంత్, కృష్ణ, అశోక్, లక్ష్మణ్, అరవింద్, కొంతం అనిల్, చందు, వేముల శ్రీకాంత్, మంత్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఏఓకు వినతి పత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు

కౌన్సిలర్‌ల ఆవిశ్వాస తీర్మానం

కలెక్టరేట్ ఏఓకు వినతి పత్రం అందజేత

సంగారెడ్డి మున్సిపాలిటి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ శంకరి లతాలపై అవిశ్వాస తీర్మానం కోరుతూ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కౌన్సిలర్లు వినతి పత్రంను అందజేశారు. మున్సిపల్ కౌన్సిల్‌కు సంబందించిన 22 మంది సభ్యులతో కూడిన వినతి పత్రంను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఏఓకు ఏడవ వార్డు కౌన్సిలర్ బి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో సభ్యులు కలిసి అందజేశారు.ఈసందర్భంగా కౌన్సిలర్‌లు బోయిని. విజయలక్ష్మి, ఎం.విష్ణువర్ధన్‌లు విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, ఆమే భర్త ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నిధుల కెటాయింపులో వివక్షచూపుతున్నారని, వార్డు కౌన్సిలర్లకు కనీస విలువలేకుండా పోయిందని ఆరోపించారు. చైరపర్సన్ అయిపోయనాను నాకు ఏవరు ఏమీచేయరని ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఏకౌన్సిలర్ కూడ సంతృప్తిగా లేడని అన్నారు. చైర్‌పర్సన్,అమే భర్త ఓంటేత్తు పోకడల కారణంగానే ఆవిశ్వాసం పెట్టాల్సి వచ్చిందని గుర్తుచేశారు. తమకు 28మంది కౌన్సిలర్ల మద్దతు ఉందని,ఈరోజు 22మంది వచ్చారని అన్నారు.ఇది పార్టీకి వ్యతిరేక కార్యాక్రమం కాదని, వ్యక్తులకు మాత్రంమే వ్యతిరేకమని అన్నారు.జిల్లా మంత్రి హరీష్‌రావు, మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ల ఆశిర్వాదం తీసుకుంటామని వారు అన్నారు.ఏఓకు అందజేసిన ఆవిశ్వాస తీర్మానం ప్రతిపై సంతకాలు చేసిన వారిలో వరుసగా వార్డు కౌన్సిలర్లపేరు, వారి వార్డు సంఖ్య ఇలా ఉన్నాయి.బి.విజయలక్ష్మి7వార్డు, కొత్తపల్లి శ్రీకాంత్16 వార్డు, ఎం.విష్ణువర్ధన్ 3వార్డు, ఎ.మానెమ్మ 14వార్డు, ఎస్.ఆశ్విన్ కుమార్ 18వార్డు.కె.జయరామ్ పవన్ 29వార్డు, బి.పద్మా 37 వార్డు, సిహెచ్.లావాణ్య 13వార్డు,ఎం.వీనా,35వార్డు, ఉమమహేశ్వరి 28వార్డు, సి.హెచ్.స్వప్న 19వార్డు, కె.రజని 1వార్డు, అంజమ్ 25వార్డు, ఎం.రాధకృష్ణ 21వార్డు,ఎస్.మాధూరీ 36వార్డు, డి.విజయలక్ష్మి 15, ఎం.వెంకటరాజు 30వార్డు, ఎన్,నాగరాజు 33వార్డు, మొహమ్మద్ సమీ 34వార్డు, శేక్ ఆరిఫ్ 20వార్డు, బి.శ్రీకాంత్ 8వార్డు, నాజీహ తబస్సుమ్ 38వార్డుల సభ్యులు ఉన్నారు.

గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

155 గ్రాముల గంజాయి స్వాధీనం : ఎక్సైజ్ సీఐ

రామాయంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త ః రామాయంపేట మండలం అక్కన్నపేట రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతంలో గంజాయిని అక్రమంగా తరలిస్తున్న వక్తిని అరెస్టు చేసినట్లు రామాయంపేట ఎక్సైజ్ సీఐ జయసుధ తెలిపారు. శుక్రవారం నాడు ఆమె వివరాలు వెల్లడిస్తూ నమ్మదగిన సమాచారం మేరకు శుక్రవారం నాడు సాయంత్రం 4.30 గంటల సమయంలో అక్కన్నపేట రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా 155 గ్రాములు ఎండు గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని పట్టుకోవడం జరిగిం దన్నారు. నిందితుని వివరాలు సేకరించగా తాను నాగ్సాన్‌పల్లికి చెందిన మంతూరి సాయి చరణ్ (25)గా గుర్తించామన్నారు. కాగా అతనిని పూర్తి వివరాలు అడగగా అధిక లాభా లకోసం హైదరాబాద్ చుట్టుపక్కల ఇట్టి గంజాయిని కొనుగోలు చేసి, అక్కన్నపేట, రామా యంపేట పరిసర ప్రాంతాలలో విక్రయిస్తున్నట్లు అంగీరించినట్లు ఆమె తెలిపారు. నిందితునిపై ఎక్సైజ్ చట్టం ప్రకారం యాక్ట్ 1985 ప్రకారం పలు సెక్షన్‌లు పెట్టి కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఈ దాడిలో స్థానిక ఎక్సైజ్ ఎస్ఐ విజయ్‌సిద్ధార్థ, హెడ్ కానిస్టేబుల్‌లు యాదగిరి, దుర్గారెడ్డి, సిబ్బంది శ్రీకాంత్, కనకరాజు, స్వామి, వెంకటేశం, రాకేష్, రజిత తదితరులు పాల్గొన్నారన్నారు.

గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని చూపుతున్న ఎక్సైజ్ సీఐ జయసుద, ఎస్ఐ తదితరులు (ఇన్‌సెట్‌లో) పట్టబడ్డ గంజాయి

విద్యాధరి క్షేత్రంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ప్రత్యేక అలంకరణలో శ్రీ విద్యాసరస్వతి అమ్మవారు

వర్గల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త): ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శుక్రవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య శ్రీ విద్యాసరస్వతీ అమ్మవారికి ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి ప్రత్యేక పూజలు చేశారు. మొదటగా అమ్మవారికి విశేష పంచామృ తాభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజలు, చండీ హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతలను ఘనంగా సన్మానించడంతో పాటు విశేష సంఖ్యలో హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు. అనంతరం యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి అధ్యక్షతన శ్రీ వసంత పంచమి వైభవంపై రివ్యూ నిర్వహించగా ఆయా కమిటీల బాధ్యులు హాజరయ్యారు. ఈనెల 18న నిర్వహించనున్న శనిత్రయోదశి మహోత్సవ ఏర్పాట్లపై చర్చించారు.

బ్లూ క్రాఫ్ట్ పరిశ్రమలో కాలుష్యానికి కారణాలు గుర్తించాలి

సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశం

సదాశివపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: సదాశివపేట మండలంలోని బ్లూ క్రాఫ్ట్ కాలుష్య పరిశ్రమ వల్ల పర్యావరణం దెబ్బతిందని, కాలుష్యానికి కారణాలను గుర్తించి నివేదికను సమర్పించాలని జిల్లా కలెక్టర్ శరత్ అదనపు కలెక్టర్ వీరారెడ్డిని కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులను ఆదేశించారు. పరిశ్రమను తనిఖీ చేసి నివేదికను సమర్పించాలన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి శుక్రవారం పరిశ్రమను, పరిశ్రమ ప్రాంతాలను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సదాశివపేట మండలంలోని నందికంది సమీపంలో ఉన్న ఒక పరిశ్రమ నుండి వ్యర్థ పదార్థాలు విడుదల అవుతున్నాయని, గత వారంలో 60గొర్రెలు మృత్యువాత పడటంతో పరిసర గ్రామాల ప్రతినిధులు, ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు పలు పత్రికలలో వచ్చిన కథనాల ఆధారంగా ఈ నేపథ్యంలో కాలుష్యం వెదజల్లే పరిశ్రమను తనిఖీ చేశామన్నారు. పరిస్థితులను పరిశీలించి నివేదికలను రూపొందించి వెంటనే ఉన్నతాధికారులకు సమర్పిస్తామన్నారు. ఇందులో భాగంగానే పర్యటించి స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులతో అభిప్రాయం సేకరించామన్నారు. వీరితో పాటు సంబంధిత జిల్లా శాఖల అధికారులు, నందికంది, వెల్టూరు, ముభారక్‌పూర్, గొల్లగూడెం తదితర గ్రామాల సర్పంచులు, మండల స్థాయి అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

విడుదల వేడుకలు

మున్సిపల్‌లో అతికించిన జాబితాను చూస్తున్న ప్రజలు

గజ్వేల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు మొదటిసారి ముఖ్యమంత్రిగా గెలిచి గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభలో ఇండ్లులేని నిరుపేదలకు 5వేల ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ వద్ద ఇండ్లులేని నిరుపేదల కోసం 1250 డబుల్ బెడ్‌రూం ఇళ్ళను నిర్మించారు. నిరుపేదలు ఎప్పుడెప్పుడా అని ఎదిరిచూస్తున్న ఇళ్ళ జాబితాను శుక్రవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కమిషనర్ ఎస్.విద్యాధర్‌లు మున్సిపల్ కార్యాలయంలో విడుదల చేశారు. మున్సిపల్ పరిధిలో 3,500 మంది ఇండ్లు లేని నిరుపేదలు దరఖాస్తు చేసుకోగా 1110 మంది పేర్ల జాబితాను మున్సిపల్ కార్యాలయంలో గోడకు అతికించారు. దీంతో మున్సిపల్ పరిధిలోని ఇండ్లులేని నిరుపేదలు మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని వారి పేరు వచ్చిందా లేదా అని చూసుకోవడం జరిగింది. పేర్లు రాని వారు కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఇదిలా ఉండగా విడుదల చేసిన జాబితా తుది జాబితాగా ప్రకటించలేదని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత మున్సిపల్ కార్యాలయంలో లేదా ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేయాలని సూచించారు.

రైతుల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యం

ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

గోదావరి జలాలకు పూజలు నిర్వహిస్తున్న ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

గజ్వేల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త): రైతుల సంక్షేమం కోసమే సిఎం కెసిఆర్ పనిచేస్తున్నారని ఉమ్మడి మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామం వద్ద మల్లన్నసాగర్ కెనాల్ నుండి కూడవెల్లి వాగులోకి గోదావరి జలాలను వదిలారు. ఈ సందర్భంగా గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ప్రాజెక్టులు నిర్మాణం చేసి రైతులకు నీళ్ళు ఇద్దామనుకుంటే ప్రతిపక్ష పార్టీల నాయకులు లేనిపోని ఆరోపణలు చేశారని, మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూసేకరణ చేస్తే రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తారా అని ప్రతిపక్ష నాయకులు మాట్లాడారని అన్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల నిర్మాణంతో రైతుల నీటి కష్టాలు తీరాయని, మండుటెండల్లో సైతం చెరువులు, కుంటలు నిండు కుండలా ప్రవహిస్తున్నాయన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు కొడకండ్ల కెనాల్ నుండి హల్దీ వాగులోకి నీటిని వదలడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని, ఇదే స్ఫూర్తితో దేశంలో బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఆయన వెంట జిల్లా పరిషత్ చైర్మన్ రోజా రాధాకృష్ణశర్మ, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు అన్నపూర్ణశ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెండె మధు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు కుడిక్యాల భాస్కర్, అశోక్, పలు మండలాల ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పాలనలో నర్సాపూర్ అభివృద్ధి శూన్యం

- అభివృద్ధికి నోచుకోని నూతన మున్సిపాలిటీలు

- అభివృద్ధిపై ప్రశ్నిస్తే అవిశ్వాసానికి యత్నం

నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్

నర్సాపూర్, ఫిబ్రవరి 3.ప్రభాతవార్త: నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలు అభివృద్ధికి నోచుకోవడం లేదని నర్సాపూర్ మున్సిఫల్ చైర్మన్ మురళీయాదవ్ అన్నారు.శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలు మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు సొంత భవనాలు లేవని, సరిపడా సిబ్బందిని కూడ ప్రభుత్వం నియమించలేదని విమర్శించారు.పన్నులు పెంచి వసూలు చేయడం కోసమే నూతనంగా మున్సిపాలిటీలను ఏర్పాటు చేశారే తప్ప అభివృద్ధి కోసం కాదని అన్నారు.గ్రామ పంచయతీల్లో సర్పంచ్ లు చేసిన పనులకు బిల్లులు చెల్లించక పోవడంతో రాష్ట్రంలో సుమారు 1000 మంది సర్పంచ్‌లు మనస్థాపానికి గురై ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన తెలిపారు.గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులే తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి నిధులు ఇవ్వడం లేదన్నారు.స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని అన్నారు. మున్సిఫల్ శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్న కెటిఆర్ మున్సిపాలిటీల అభివృద్ధికి ఇప్పటి వరకు ఏమి చేశారో చెప్పాలన్నారు.నియోజకవర్గంలో అభివృద్ధి జరుగడం లేదని ప్రశ్నిస్తున్న తనపై అవిశ్వాసం పెట్టె ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. అవిశ్వాసానికి తాను భయపడేదిలేదని అవిశ్వాసాన్ని ఎదుర్కొనేందుకు తాను సిద్దంగా ఉన్నానన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పై అవిశ్వాసం పెట్టె రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు.ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తన సొంత మండలమైన కౌడిపల్లిని మాత్రమే అభివృద్ధి చేసుకుంటున్నారని మిగతా మండలాలను ఆయన పట్టించుకోవడం లేదన్నారు.నర్సాపూర్ నియోజకవర్గాన్ని సంవత్సరాల తరబడి పరిపాలిస్తున్న అగ్రవర్ణాలకు నియోజకవర్గంలోని బహుజనులు తగిన బుద్ధి చెప్పెరోజులు త్వరలోనే వస్తాయని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ అధ్వర్యంలో కాషాయం జెండా ఎగుర వేస్తామన్నా ధీమాను ఆయన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్‌లు బుచ్చెష్‌యాదవ్, రాజెందర్, ఎరుకలి యాదగిరి,బిజెపి నాయకులు పాపగారి పెద్ద రమేశ్‌గౌడ్,ఎర్రగొల్ల రమేశ్‌యాదవ్, ఆంజనేయులుగౌడ్, పాపగారి చిన్న రమేశ్‌గౌడ్, సురేశ్‌గౌడ్, నీరుడి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, కౌన్సిలర్‌లు తదితరులు

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కొల్చారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఒక వ్యక్తి ఘటన కొల్చారం మండల పరిధిలోని సీతారం తండాలో చోటుచేసుకుంది. కొల్చారం ఎస్ఐ సారా శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం కొల్చారం మండలం సీతారం తండాకు చెందిన మలోత్ బాలు (36), వృతి కూలిపని, మృతునికి భార్య సునిత తోపాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మధ్యానికి బానిసై ఎటువంటి పనులు చేయకుండా ఇంటివద్ద ఉం డగా, కుటుంబ పోషణ కష్టంగా మారగా, ఇదే విషయమై ఇరువులు భార్యా భర్తలు తరచుగా గొడవలు పడినారని, మద్యం తాగటానికి మృతుడు గ్రామంలో చిన్న చిన్న అప్పులు చేసినాడు. అయితే ఈ నెల 1వ తేదీ నాడు మళ్ళీ ఇరువురు గొడవ పడగా, గురువారం నాడు రాత్రి 10 గంటలకు ఇద్దరు ఇంట్లో పడుకుగా మధ్య రాత్రి సునీత మేల్కొని లేచి చూడగా బాలు కనపడపోవడంతో, బాలును వెతకగా తమ ఇంటి వెనకాల గల రేకుల షెడ్డులో గల ఇనుప రాడ్‌కి టవల్‌తో ఉరి వేసుకొని చనిపోయి ఉన్నాడని భార్య తెలిపింది. తన భర్త మద్యానికి బానిసై, ఎటువంటి పనులు చేయకుండా ఉండి తాగుడుకు చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక ఉరి వేసుకుని చనిపో యినాడని, తన భర్త మరణం విషయంలో ఎటువంటి అనుమానం లేదని తెలిపిందని ఎస్ఐ సారా శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకో వాలని గ్రామ సర్పంచ్ శీను నాయక్ తోపాటు తండా వాసులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల జాబితా విడుదల

గజ్వేల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు మొదటిసారి ముఖ్యమంత్రిగా గెలిచి గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభలో ఇండ్లులేని నిరుపేదలకు 5వేల ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి మున్సిపల్ పరిధిలోని సంగాపూర్ వద్ద ఇండ్లులేని నిరుపేదల కోసం 1250 డబుల్ బెడ్‌రూం ఇళ్ళను నిర్మించారు. నిరుపేదలు ఎప్పుడెప్పుడా అని ఎదిరిచూస్తున్న ఇళ్ళ జాబితాను శుక్రవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, కమిషనర్ ఎస్.విద్యాధర్‌లు మున్సిపల్ కార్యాలయంలో విడుదల చేశారు. మున్సిపల్ పరిధిలో 3,500 మంది ఇండ్లు లేని నిరుపేదలు దరఖాస్తు చేసుకోగా 1110 మంది పేర్ల జాబితాను మున్సిపల్ కార్యాలయంలో గోడకు అతికించారు. దీంతో మున్సిపల్ పరిధిలోని ఇండ్లులేని నిరుపేదలు మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని వారి పేరు వచ్చిందా లేదా అని చూసుకోవడం జరిగింది. పేర్లు రాని వారు కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. ఇదిలా ఉండగా విడుదల చేసిన జాబితా తుది జాబితాగా ప్రకటించలేదని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత మున్సిపల్ కార్యాలయంలో లేదా ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేయాలని సూచించారు.

తంప్లూర్‌లో అవగాహన కల్పిస్తున్న కళాబృందం

తంప్లూర్‌లో డిసిసిబి సేవలపై అవగాహన

టేక్మాల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: మండల పరిధిలోని తంప్లూర్ గ్రామంలో జిల్లా సహకార బ్యాంక్ సేవలపై రైతులకు శుక్రవారం కళా బృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, బ్యాంక్‌లో తక్కువ వడ్డీ ఉంటుందన్నారు. బ్యాంక్‌లో గోల్డ్ లోన్, ఫిక్సిడ్ డిపాజిట్లపై అధికవడ్డీని ఇస్తున్నట్లు చెప్పారు. ఖాతాదారులకు గూగుల్‌పే సౌకర్యాలను అందిస్తున్నట్లు మేనేజర్ చంద్రశేఖర్ చెప్పారు. సహకార బ్యాంక్ సేవలను రైతులు, ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తంప్లూర్ సర్పంచ్ సంగయ్య, ఎంపిటీసీ భూమయ్య, బ్యాంక్ ఫీల్డ్‌ఆఫిసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వర్ధరాజ్‌పూర్‌లో ప్రారంభమైన కంటి వెలుగు

వర్ధరాజ్‌పూర్‌లో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ ప్రవీణ్

మర్కుక్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త): కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ప్రవీణ్ అన్నారు. మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్ గ్రామంలో శుక్రవారం కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రవీణ్, ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్, బిఆర్ఎస్ నాయకులు తుమ్మ కనకయ్యముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకున్నవారికి అద్దాలు, మందులను ఉచితంగా పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు సాహెర నరేష్, వైద్య సిబ్బంది జితేందర్‌రెడ్డి, నాగమణి, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని, ఆర్థిక మంత్రికి క్షీరాభిషేకం

ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ చిత్రపటాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

రామాయంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : కేంద్ర బడ్జెట్‌లో విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక నిధులు కేటాయించడం పట్ల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ప్రధాని నరేంద్రమోడీ, ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఈమేరకు మోడీ, నిర్మలాసీతారామన్ చిత్రపటాలతో పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి, మెదక్ చౌరస్తాలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు సుంకోజు దామోదర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో విశ్వకర్మ వికాస్ యోజన పథకానికి 2023-24 వార్షిక బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించడం ఎంతో సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఐక్య సంఘం అధ్యక్షులు కొడపర్తి లక్ష్మణాచారి, స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఎల్లి లక్ష్మీనారాయణ, మనుమయ సంఘం ఉపాధ్యక్షులు కొడపర్తి నరేందర్‌చారి, గౌరవ అధ్యక్షులు వడ్ల వెంకటేశం, ముత్యాల బాల్‌చంద్రం, వంగల ముకుందం, కమ్మరి యాదగిరి, కమ్మరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

మసీదు అభివృద్ధికి కృషి : దేవేందర్‌రెడ్డి

అంబాజీపేటలోని దర్గాలో ప్రార్థనలు చేస్తున్న దేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: మండల పరిధి అంబాజిపేట గ్రామంలోని సయ్యద్ బాబాహుస్సేన్ దర్గాలో గురువారం రాత్రి ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. దర్గా అభివృద్ధికి రూ.4.5 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట భారస పార్టీ మండలాధ్యక్షుడు రాజు, రైతు బందు మండల అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, సత్యనారాయణ, హైమత్, నారాయణ,నవాజ్, బాగారెడ్డి, హేమచంద్రం, నవీన్‌గౌడ్, లక్ష్మణ్, సుధాకర్, దుర్గపతి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీగండభేరుండ లక్ష్మీనర్సింహస్వామి జాతర

నర్సాపూర్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: మండలపరిధిలోని లింగాపూర్‌లో ఈనెల 4 నుండి 8వ తేదీవరకు ఐదురోజులపాటు శ్రీగండబేరుండ లక్ష్మీ నర్సింహస్వామి జాతర ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ ఉప్పలపు అశోక్, ఎంపిటిసీ శ్రీనివాస్‌గుప్త తెలిపారు. 4న స్వామి పల్లకిసేవలో గుట్ట పైకి వేంచేయుట, 5న శ్రీలక్ష్మీనర్సింహస్వామి కళ్యాణం, తీర్థ ప్రసాద వితరణ, 6న సత్యనారాయణ వ్రతాలు, మొక్కులు తీర్చుట, గుమ్మడమ్మ ఆలయం వద్ద అగ్నిగుండాలు, బండ్లు తిరుగుట, రాత్రి అంజమ్మ చరిత్ర భాగవతం, 7న పాచిబండ్లు తిరుగుట, ఒగ్గుకథ తీర్థప్రసాద వితరణ, 8న గుట్ట పైనుండి స్వామివారు పల్లకిలో గ్రామంలోకి తిరిగి వచ్చుటవంటి కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మయ్య, వార్డుసభ్యులు, గ్రామపెద్దలు వెంకటయ్య, లక్ష్మినర్సయ్య, సాలె నర్సింలు, దండునారాయణ, కంజర్ల ఆంజనేయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే బిజేపితేనే అభివృద్ధి సాధ్యవుతుందని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్ తెలిపారు. శుక్రవారం చిన్నశంకరంపేటలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయో ఎన్నికల్లో ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు పోగుల రాజు, నాయకులు సురేష్, చంద్రశేఖర్, నరేందర్‌రెడ్డి, దశరథ్, దాసు, రాజు, మంజుల, శివలక్ష్మి, వనం నర్సింలు, నరేష్, శ్రీను పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్

శత శాతం పన్ను లక్ష్యాని సాధించాలి

జిల్లా పంచాయతి అధికారి సాయిబాబ

కౌడిపల్లి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: జిల్లావ్యాప్తంగా ఉన్న పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు ఈ ఏడాది ప్రభుత్వం ప్రతిపాదించిన శత శాతం పన్ను లక్ష్యాన్ని సాధించి తీరాలని జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కౌడిపల్లి పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ కంటివెలుగు కార్యక్రమం విజయవంతం చేయాలని ఆదేశాలు జారీచేయడంతో తనిఖీచేసి, సూచనలు ఇవ్వటానికి విచ్చేసినట్లు తెలిపారు. గతంలో ప్రతిరోజు 137మందిని స్క్రీనింగ్ చేయాలని ఇచ్చిన సంఖ్యతో జిల్లా లక్ష్యం చేరుకున్నందున ఇప్పుడు రోజుకు 150 మందికి కంటి పరీక్షాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో 18 సంవత్సరాలు పైబడి వారందరికి కంటి పరీక్షలు చేయాలని కలెక్టర్ ఆదేశమని ఆయన గుర్తుచేశారు. కంటి వెలుగు విజయవంతానికి అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, ఐకెపి సిఎలు కలిసి సమన్వయంతో ప్రచారం మరింత వేగవంతం చేసి ప్రజలను కంటి పరీక్షలుచేసుకోవడానికి ఉత్సాహవంతులుగా చేయాలని ఆయన తెలిపారు.అలాగే వచ్చే మహాశివ రాత్రి పండు సందర్భంగా ఏడుపాయల జాతరల్లో భక్తుల మౌళికవసతులు కల్పించడంలో భాగంగా పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పన్నుల వసూలు కార్యక్రమం మరింత వేగం చేసి లక్ష్యం అధిగమించాలని ఆయన తెలిపారు. జిల్లా లక్ష్యం రూ.10.20 కోట్ల లక్ష్యం ఇవ్వగా నేటికి రూ.6 కోట్లు మాత్రం వసూల్ చేసినట్లు ఆయన అన్నారు. మిగతా రూ. 4.20 కోట్ల పన్నులను మార్చినెల ఆఖరిలోపు పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు కలసి వసూలుచేసి వంద శాతం పూర్తిచేయాలని ఆయన హితువు పలికారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తోపాటు కౌడిపల్లి పంచాయతీ కార్యదర్శి వెంకటేశం, కారోబార్ యేల్లం, ఆశా వర్కర్ చెన్నమ్మ, కంటి వెలుగు శిబిరంలో పరీక్షలు చేయించుకోవడానికి విచ్చేసిన గ్రామ ప్రజలు తదితరలు ఉన్నారు.

పంచాయతీ సిబ్బందితో మాట్లాడుతున్న సాయిబాబ

మంచికుంటలో పూడికతీత పనులను ప్రారంభిస్తున్న జెడ్‌పిటిసి, ఎంపిపి బాలమల్లు యాదవ్

మంచికుంట మరమ్మతుకు నిధులు మంజూరు

-జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్

వర్గల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త): మండల పరిధిలోని జబ్బాపూర్ శివారు లోగల మంచికుంట మరమ్మతుకు రూ.13.40 లక్షలు మంజూరైనట్లు జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం కుంట మరమ్మతు పనులను సర్పంచ్ నర్సమ్మ, ఇరిగేషన్ ఏఈ గురుప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంజూరైన నిధులతో కుంట కట్ట, తూము, మత్తడి మరమ్మతులు, పూడికతీత పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే నవోదయవద్ద హల్దీ ప్రాజెక్టులోకి గోదా వరి జలాలు వదలడంతో రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండలఅధ్యక్షులు సంతోష వెంకటేష్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, కో-ఆప్షన్ సభ్యులు ఫరూక్, మండల పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, నేతలు యాదగిరి, సురేష్, రాజు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ పూజలు

చైర్మన్ రాజమౌళిని సన్మానిస్తున్న గౌడ సంఘం అధ్యక్షుడు రాజాగౌడ్

గజ్వేల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త): పట్టణంలోని శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయంలో శుక్రవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం పట్టణ అధ్యక్షుడు లింగంగారి రాజాగౌడ్‌తో పాటు సంఘ సభ్యులు శాలువాతో చైర్మన్ రాజమౌళిని సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ రేణుకాఎల్లమ్మ తల్లి అనుగ్రహంతో అందరూ సంతోషంగా ఉండాలని, పేదల ముఖాల్లో ఆనందం కోసం సిఎం కెసిఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మున్సిపల్‌లో సొంత ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్ళ జాబితాను ప్రకటించడం జరిగిందని, అర్హులను గుర్తించి జాబితాను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఆయన వెంట కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్‌రెడ్డి, పంబాల అర్చనశివకుమార్, గౌడ సంఘం నాయకులు ఉన్నారు.

పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలి

సిఐటియు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరావు

పటాన్‌చెరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: పటాన్‌చెరు పట్టణంలో నివసిస్తున్న పేదలకుక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని శుక్రవారం పటాన్‌చెరు పట్టణంలోని జిహెచ్‌ఎంసి కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ పటాన్‌చెరు పట్టణంలో గల 30 సంవత్సరాలుగా వేలాది మంది ప్రజలు కిరాయి ఇండ్లలో ఉంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2017లో డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. ఇప్పటి వరకు పటాన్‌చెరు నియోజకవర్గంలో ఒక్క పేదవాడికి కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. మండలంలోని బీరంగూడ, కొల్లూరు, పోచారం, ఘనాపూర్‌లలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయన్నారు. వేలాది మంది ప్రజలు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని పేదలు దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఇప్పటి వరకు సర్వే పూర్తి కాలేదని అధికారులు గందర గోళం ఉన్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు, బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో పటాన్‌చెరు జిహెచ్‌ఎంసి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బాధితులు

మాదారం గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపిపి లతారమేష్‌గౌడ్

గ్రామాల అభివృద్ధే సిఎం కెసిఆర్ లక్ష్యం : ఎంపిపి

వర్గల్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త): గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సిఎం కెసిఆర్ పనిచేస్తున్నారని ఎంపిపి లతా రమేష్‌గౌడ్ అన్నారు. వర్గల్ మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు నూతన భవనాల నిర్మాణం కోసం రూ.7 కోట్లు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. మండల పరిధిలోని మాదారం గ్రామంలో సర్పంచ్ ముత్తి రామచంద్రంతో కలిసి పంచాయతీ భవన నిర్మాణానికి ఆమె భూమిపూజ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలోని పంచాయతీ భవనాలు శిథిలావస్థకు చేరుకున్న విషయాన్ని మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసినట్లు స్పష్టం చేశారు. అలాగే అంతర్గత రోడ్ల సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లగా రూ.3 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

రెడ్డి ఆత్మీయ సభను విజయవంతం చేయండి

రాయపోల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : ఈ నెల 5వ తేదీన ఆదివారం గజ్వేల్‌లోని పిఎన్‌ఆర్ గార్డెన్‌లో జరిగే రెడ్డి సంఘం ఆత్మీయ సభను విజయవంతం చేయాలని రాయపోల్ మండలం అంకిరెడ్డిపల్లి సర్పంచ్,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు వెంటకనర్సింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి రెడ్డి కుటుంబం ఆర్థికంగా ఎదగలంటే ప్రతి ఒక్క రెడ్డి సోదరుడు ఏకమై ఐక్యమత్యంతో పోరాడితేనే ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదుగుతారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే పథకాలు, ఉద్యోగాలు ఇతర సబ్సిడి రుణాలు పొందే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇందుకోసం వివిధ జిల్లాల ప్రతి రెడ్డి సంఘం సోదరులు అందరూ హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆయుష్ మెడికల్ ఆఫీసర్ల నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లాలో కాంట్రాక్ట్ ప్రాతిపదకన ఆయుష్ మెడికల్ ఆఫీసర్ల భర్తీకి దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ శుక్రవారం ఒక ప్రకటలో తెలిపారు. జిల్లాలో 9 ఆయుష్ మెడికల్ ఆఫీసర్ల పోస్టులను సంవత్సరల కాలానికి కాంట్రాక్టు ప్రాతిపదికను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆయుర్వేదిక్ 5 పోస్టులు, హోమియోపతి 4 పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. పోస్టులకు బిఎఎంఎస్/బిహెచ్‌ఎంఎస్ అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఇండియన్ మెడిసన్ బోర్డ్‌లో నమోదై ఉండాలని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఈ నెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 22 నుండి 27 వరకు దరఖాస్తుల స్క్రూటీని జరుగుతుందని, 28న ప్రొవిజినల్ మెరిట్ లిస్టు నోటీసు బోర్డులో ప్రదర్శిస్తారని, అభ్యంతరాలను స్వీకరిస్తారని, మార్చి 6, ఫైనల్ సెలక్షన్ లిస్ట్‌ను ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు మార్చి 8న కౌన్సిలింగ్ నిర్వహించి నియామక ఉత్తర్వులు జారీ చేస్తారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఫిబ్రవరి 20 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులకు, గైడ్లైన్స్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వైబ్సైట్ నుండి పొందవచ్చని సూచించారు.

హుస్నాబాద్ ఎసిపి కార్యాలయ భవనానికి నిధులు మంజూరు

హుస్నాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : పట్టణంలోని పోలీస్‌శాకు చెందిన ఏసిపి కార్యాలయానికి తెలంగాణ ప్రభుత్వం 2కోట్ల 82 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ ప్రకటించారు. హుస్నాబాద్ అభివృద్ధిలో భాగంగా అన్నివిభాగాలు డివిజన్ కేంద్రంలో ఉండేలా ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతుందని వెల్లడించారు.

విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్స్ పంపిణీ

పటాన్‌చెరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: పటాన్‌చెరు మండలం చిన్నకంజర్ల గ్రామంలోని ఎంపియుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో పార్కర్‌హనీఫిన్ ఇండియా వారి సహకారంతో మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థవారు ఎడ్యూకేషన్ కిట్స్‌ను శుక్రవారం సరఫర చేయడం జరిగింది. వాటర్ ప్యూరిఫైయర్, షటిల్, క్యారం బోర్డ్, వాలీబాల్, ఫుట్‌బాల్, ప్లేట్స్, క్రికెట్ కిట్, చెస్ బోర్డ్, ఇండోర్ గేమ్స్ కిట్స్, ఔట్‌డోర్ కిట్స్ గేమ్స్ క్రీడలకు సంబంధించిన కిట్స్‌లను అందజేయడం జరిగింది. ఈసందర్భంగా మెడ్వాన్‌డైరెక్టర్ హెచ్.మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయటానికి ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గీతరాని, సిడబ్ల్యూసి మెంబర్, జి వెంకటేశం, పార్కర్ హనీఫిన్ వారి సిబ్బంది లక్ష్మీ, చిన్నకంజర్ల ఎంపియుపిఎస్ పాఠశాల హెచ్ఎం గీతరాణి, సర్పంచ్ నారాయణరెడ్డి, ఉపసర్పంచ్ రామచంద్రరెడ్డి, వైస్ చైర్మన్ జహంగీర్, ఎస్ఎంసి చైర్మన్ కురుమ శ్రీనను, చైల్డ్‌లైన్ కో-ఆర్డినేటర్ మహాజీబ్, మెడ్వాన్ కో-ఆర్డినేటర్ హఫీజ్, నవీన్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

కొమురవెల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేధిక రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కొమురవేల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇళ్లు, స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం మండల వ్యాప్తంగా మూడు సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నప్పటికి ప్రభుత్వం, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కొమురవెల్లి మండలంలో నిర్మించిన ఇళ్లల్లో అనర్హులు ఉంటున్నారని, నిజమైన పేదలకు చెందడం లేదనిచెప్పారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకోసం పేదలు దరఖాస్తులు పెట్టుకున్నారని, కాని నేటికి ప్రభుత్వం పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే పూర్తిచేసి అర్హులకు మంజూరు చేయాలన్నారు. అలాగే సొంత స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి డబ్బులు ఇస్తామని ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం హామి ఇచ్చిందన్నారు. మార్చిలో జరిగిన అసెంబ్లీ సమావేశాలలో సాక్షాత్తు ముఖ్యమంత్రి ఇంటి స్థలం ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటన చేశారని, ప్రభుత్వం తక్షణమే పేదల ఇంటి నిర్మిణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. పేదలకు సొంత ఇళ్లు లేకపోవడం వల్ల తాము చేసిన కష్టంలో అధిక భాగం ఇంటి అద్దెలకే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని లేనియెడల పెదనద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ లక్ష్మీనారాయణకు సమర్పించారు. కార్యక్రమంలో బద్దీపడగా కృష్ణారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సనాది భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవీందర్, ఐద్వా జిల్లా కార్యదర్శి అతిని శారదా, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బక్కెల్లి బాలకిషన్, తాడూరి నరేష్, సార్ల యాదయ్య, మల్లేశం, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

స్టీల్ ప్లేట్లను అందజేస్తున్న సర్పంచ్ నరేష్

కంటివెలుగును సద్వినియోగం చేసుకోండి

-సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 3 (ప్రభాతవార్త): మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్, కో-ఆప్షన్ సభ్యుడు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు మాసూరి కావ్యదర్గయ్యతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం ఉచితంగా అందించే కంటి అద్దాలను, ఆపరేషన్లను వినియోగించుకోవాలన్నారు. అనంతరం కంటివెలుగు కార్యక్రమానికి వచ్చిన సిబ్బందికి స్టీల్ ప్లేట్లు, గ్లాసులను సర్పంచ్ రాచర్ల నరేష్ సొంత ఖర్చులతో అందజేశారు. ప్లాస్టిక్ నివారణలో భాగంగా స్టీల్‌ప్లేట్లను అందజేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కంటివెలుగు పథకాన్ని నిర్వహించేందుకు గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నుండి రోజుకు రూ.వెయ్యి చొప్పున అందించే ఆర్థిక సహాయపు చెక్కును జగదేవ్‌పూర్ ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ సర్పంచ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సయ్యద్ అజాం, గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయిబాబా, కారోబార్ రాంచంద్రం, విఆర్ఏలు బరిగె కనకయ్య, గడ్డం రాజు, ఏఎన్ఎం మంజుల, ఆశ వర్కర్ మమత, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

స్కేటింగ్ క్రీడాకారుడికి సన్మానం

స్కేటింగ్ క్రీడాకారుడు మధును పూలమాలలతో సన్మానిస్తున్న బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పంబళ్ల బిక్షపతి

నర్సాపూర్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: స్కేటింగ్ క్రీడా అందరికి అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో కేరళ రాష్ట్రానికి చెందిన మధు స్కేటింగ్ క్రీడాయాత్రను నిర్వహిస్తున్నాడు. కేరళ నుండి కన్యాకుమారి వరకు 2500 కిలోమీటర్లు స్కేటింగ్ యాత్ర చేయడానికి అతడు పూనుకున్నాడు. యాత్రను జనవరి 17న కేరళలో ప్రారంభమై శుక్రవారం హైదరాబాద్, గుమ్మడిదలమీదుగా నర్సాప

రాజకీయాలకు అతీతంగా అంబర్‌పేట అభివృద్ధి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

తిలక్‌నగర్‌లో డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, చిత్రంలో కార్పొరేటర్ ఎన్.అమృత

హైదరాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : రాజకీయాలకు అతీతంగా అంబర్‌పేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చేపడుతున్నామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శుక్రవారం నల్లకుంట డివిజన్, తిలక్‌నగర్‌లో స్థానిక కార్పొరేటర్ ఎన్.అమృతతో కలిసి ఎమ్మెల్యే ఫండ్ కింద 27లక్షల వ్యయంతో చేపట్టిన డ్రైనేజీ పైప్ లైన్ పనులను ప్రారంభించారు. అంతకు ముందు ఈ సందర్భంగా స్థానిక కాలనీలో పర్యటించి ప్రజల సమ స్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబర్‌పేట డివిజన్‌లో తాను ఎమ్మెల్యే కాకముందు అనేక సమస్యలు నెలకొన్ని ఉన్నాయని చెప్పారు. నియోజకవర్గంలోని సమ స్యల న్నింటిని సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల దృష్టికి తీసుకొచ్చి దశలవారిగా సమస్యలను పరిష్క రిస్తు న్నామని చెప్పారు. నియోజకవర్గంలో ఎక్కడ సమస్యలు నెలకొన్ని తన దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కరానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిఆర్ఎస్, బిజెపి నేతలు, స్థానిక బస్తీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

ఎర్రోళ్ల శ్రీనివాస్

5వ వార్డు సంజీవయ్య నగర్‌లో కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించిన మెడికల్ చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, చిత్రంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ వెంకట్ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రతి పేదవాడికి మెరుగైన ఉచితవైద్యం అందించాలన్న దృఢసంకల్పంతో బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని టీఎస్.ఎం.ఎస్.ఐడిసి చైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం 5వ వార్డు సంజీవయ్య నగర్ వీకర్ సెక్ షన్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగుశిబిరాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్పొరేట్ ఆసుపత్రుల కంటే దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు పనిచేస్తున్నాయన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు టీ డయగ్నాస్టిక్ ద్వారా 56 పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య పరీక్షలు జరుపుతుందన్నారు. అదే విధంగా వివిధ రోగాలతో బాధపడుతున్న రోగులకు 80 రకాల మందులు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వెంకట్, ఎస్.పి.హెచ్ ఓలు డాక్టర్ రాజకుమారి, లక్ష్మి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విశాల్,బస్తీ అధ్యక్షులు కొంపల్లి దాస్,నాయకులు నర్సింగ్, అనీల్, శివా,రవి, సుధాకర్, మార్కెట్ మాజీ డైరెక్టర్ మహంకాలి షర్వీన్, మాదిగ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపొందిన విజేతలకు బహుమతులు, ప్రశంసపత్రాలు

మధురానగర్ ఇండోర్ స్టేడియం వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థులకు జ్ఞాపికలను అందజేస్తున్న సినీ హీరో విశ్వకార్తికేయ

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : వెంగళ రావ్ నగర్‌లోని మదురా నగర్ సంక్షేమ సమితి సామాజిక భవనం శ్రీసాగి రామకృష్ణమరాజు హాల్, దండు చిన్నసత్యనారాయణ ఇండోర్ స్టేడియం లో, జిమ్ 24వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కోడె సాంబశివరాజు అద్యక్షత వహించగా ప్రముఖ సిని నటి దివ్యవాణి, సినిహీరో విశ్వకార్తికేయలు పాల్గొన్నారు. ఈవార్షికోత్సవ సందర్భంగా కాలనీలోని విద్యార్థిని విద్యార్థులకు పలు ఆటల పోటీలను నిర్వహించారు. అందులో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రశంసపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో సమైక్యంగా అబివృద్ధి పథంలో ఆదర్శంగా నిలిచిన మధురానగర్ కాలనీలో జరిగిన ఈవేడుకల్లో తాను పాల్గొని బహుమతులను ప్రధానం చేయడం ఆనందంగా ఉందన్నారు. అదేవిధంగా కాలనీలోని సీనియర్ సిటిజన్స్‌కూడా క్యారమ్స్, టిటి, స్పీడ్ వాక్ వంటి పోటీలను నిర్వహించడం జరిగింది. దాదాపు 130మంది విజేతలకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు కోడెసాంబశివరావు, దామోదరరావు, అజయ్‌కుమార్, కార్యదర్శి కళ్యాన్ చక్రవర్తి, గోపాల్‌రెడ్డి, డాక్టర్ శ్రీలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు వృత్తి జీవితంతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

వైస్ చాన్స్‌లర్ ప్రొ. రవీందర్ యాదవ్

మాట్లాడుతున్న ఒయూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్,చిత్రంలో రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మినారాయణ

తార్నాక, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: ఉద్యోగులు వృత్తి జీవితంతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఒ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ. రవీందర్ యాదవ్ పేర్కొన్నారు. వృత్తి జీవిత లక్ష్యాలను వేగవంతం చేయటంలో చక్కని ఆరోగ్య అలవాట్లు అనే అంశంపై ఒ.యూ సెనేట్ హాల్లో ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన సదస్సుకు వైస్ చాన్స్‌లర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉంటేనే ఏదైన చేయగలం అన్నారు. అందుకు ఆరోగ్యం కోసం వ్యాయమం, ఆహారపు అలవాట్లు, సంతోషమైన జీవితంతో జీవనం కొనసాగించాలని సూచించారు. అమెరికా హుస్టన్ నగరంలోని ఎమర్జెన్సీ మెడిసిన్ మెడికల్ డైరెక్టర్ డా.రాధేశ్యాం మిర్యాల మాట్లాడుతూ జీవనం శైలిలో వస్తున్న మార్పులే అన్ని జబ్బులకు కారణమన్నారు. ఆరోగ్య జీవనానికి ప్రతి ఒక్కరు ఒకే విధమైన పారామీటర్స్ ఉండవచ్చన్నారు. జీవితాన్ని ఆనందమయం చేసుకోవడం వల్లే వ్యాధులకు దూరంగా ఉండోచ్చన్నారు. సాటి వ్యక్తులను ప్రేమించడం వల్లనే వ్యాదులకు దూరంగా ఉండోచ్చన్నారు. యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొ.మల్లేశం, ప్రొ. శశికాంత్ కులకర్ణి, డా. చలమల వెంకటేశ్వర్లు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మినారాయణ,రామ్‌దాస్ మంతెన, ప్రొ.మంగు నాయక్, ప్రొ.శిరీష, ఉద్యోగ సంఘాల నాయకులు జ్ఞానేశ్వర్, భోధన, భోదనేత ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

ధర్నాలో మాట్లాడుతున్న ఎస్.బాల్‌రాజ్

సైఫా బాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటిలు, కార్పొరేషన్లు, పుర పాలక సంఘాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 24 వేలు చెల్లించాలని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి యూసఫ్, ఎస్.బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ఏరియర్స్ చెల్లించని మున్సిపాలిటిలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్‌సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ ఎదుట జరిగిన కార్మికుల భారీ ధర్నాలో వారు ప్రసంగించారు. కార్మికులకు ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్ , ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి వారిని పర్మినెంట్ చేయాలని కోరారు. ఎఐటియుసి సినీయర్ నాయకుడు వి.ఎస్.బోస్ మాట్లాడుతూ కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్ చెల్లింపులు సక్రమంగా అమలు చేయాలని, ఇఎస్ఐ గుర్తింపు కార్డులు పంపిణి చేయాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి డిప్యూటి ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహా మాట్లాడుతూ ఉద్యోగ, కార్మికులకు 12వ పిఆర్ఎసిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో ఎఐటియుసి నేతలు పి.ప్రేమ్‌పావని, యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యేసురత్నం, మందా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు అన్నమాచార్య సంగీత, నృత్య కళాశాల వార్షికోత్సవం

మెహిదీపట్నం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ సత్యనారాయణ కాలనీలో నడుపబడుచున్న అన్నమాచార్య ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాల వార్షికోత్సవం, సద్గురు త్యాగరాజ స్వామి వారి 176వ సంగీత ఆరాధనోత్సవ వేడుకలు ఈనెల 4న గుడిమల్కాపూర్‌లోని సాయిబాబా మందిరంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ యస్.వి. రమణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మామిడి హరికృష్ణ, గౌరవ అతిథిగా యం. రామ్‌రాజ్, ఆత్మీయ అతిథిగా శివకుమార్‌లు హాజరైతున్నట్లు, వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఉదయం పూజా కార్యక్రమం, సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి పంచరత్న కీర్తనల గోష్ఠిగానంతో పాటు సాయంత్రం 200 మంది కళాశాల విద్యార్థినీ, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వార్షిక పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ చేస్తామన్నారు.

కంటి వెలుగు డాక్టర్ల బృందానికి అభినందన

డాక్టర్ల బృందంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి. చిత్రంలో పద్మజ, ఎం.మనోజ్‌రెడ్డి తదితరులు

సైఫాబాద్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: పది రోజులపాటు సచివాలయంలో 'కంటి వెలుగు' ప్రత్యేక శిభిరాన్ని విజయవంతంగా నిర్వహించిన డాక్టర్లు, సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అభినందించారు. ఈ శిభిరంలో మొత్తం 1240 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగింది. హైదరాబాద్ డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ పద్మజ ఆధ్వర్యంలో 18 మందితోగల వైద్య బృందం గత నెల 23వ తేదీ నుంచి ఈ శిభిరాన్ని నిర్వహించింది. సచివాలయంలో 1240 మంది అధికారులు, ఉద్యోగులకుక నేత్రాల పరీక్షలు నిర్వహించడం జరిగిందని పద్మజ తెలిపారు. వీరిలో 550 మందికి రీడింగ్ గ్లాస్‌లు, 404 మందికి కండ్లద్దాల కోసం రిఫర్‌చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు దీప్తిప్రియాంక, ఎం.మనోజ్‌రెడ్డి, మాధురి, సందీప్, దాసీరెడ్డి, ఆలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శించిన మంత్రి

కిమ్స్‌లో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ నాయకుడు సిరాజ్ ను పరామర్శిస్తున్న మంత్రి తలసాని

బేగంపేట ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు సిరాజ్‌ను మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ శుక్రవారం కిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని మంత్రి అడిగి తెల్సుకున్నారు.గత కొన్ని రోజుల క్రితం అస్వస్థతకు గురైన సిరాజ్ కిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు.ఈ సందర్భంగా మంత్రి తలసాని సిరాజ్ కు మెరుగైన వైద్యం అందించాలంటూ వైద్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట కిమ్స్ హాస్పిటల్ చైర్మన్ భాస్కరరావు తదితరులు ఉన్నారు.

ట్రాఫిక్ డిసిపిని కలిసిన వ్యాపారులు

ట్రాఫిక్ వన్ డిసిపి బి.కె.రాహుల్ హెగ్డేను కలిసిన వ్యాపారులు

చార్మినార్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : ట్రాఫిక్ వన్ డిసిపిగా నియమితులైన బి.కె రాహుల్ హెగ్డేను పాతబస్తీకి చెందిన వ్యాపారి సంజయ్ అగర్వాల్‌తో పాటు పలువురు కలిశారు. నూత న ట్రాఫిక్ డిసిపి వన్ బి.కె.రాహుల్ హెగ్డేను వారు శాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో వ్యాపారి సంజయ్ అగర్వాల్,దిలీప్,మహేందర్‌రావు,అశిష్ పండిత్ సిక్‌వాల్ బాబు భాయితో పాటు పలువురు పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లాను రెండవ రాజధానిగా చేయాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కరీంనగర్ జిల్లాను రెండవ రాజధానిగా చేయాలని మన తెలంగాణ రాష్ట్ర సమైక్య పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు టైగర్ అశోక్‌నేత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లిలోని ఎంటిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టైగర్ అశోక్‌నేత మాట్లాడుతూ ప్రజాపరిపాలన సౌలభ్యం కోసం ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందడానికి కరీంనగర్ జిల్లాను రాజధానిగా చేయాలన్నారు.

టిఆర్ఎస్‌ను బొందపెట్టేది బిజెపి మాత్రమే : బిక్షపతి యాదవ్

పార్టీ జెండా ఆవిష్కరించిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

పార్టీ ఆఫీస్‌ను ప్రారంభిస్తున్న బిజెపి శ్రేణులు

మూసాపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బిజెపి పార్టీ కార్యాలయాన్ని నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి మారబోయిన రవికుమార్, మాజీ ఎమ్మెల్యే బిక్షపతియాదవ్ ఇతర బిజెపి ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యలయ ప్రారంభోత్సవంలో చేవెళ్ళ మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ గతంలో నేను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు ఎక్కడ అవినీతి లేకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసామని అన్నారు. ప్రస్తుతం టిఆర్ఎస్ నాయకులు చెరువుల కబ్జా దగ్గర నుంచి మొదలుకుని ఎక్కడ ప్రభుత్వ భూములు ఉన్న దోచుకోవడం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా కబ్జాలమయమై హైదరాబాద్‌లో చుట్టూ ఉన్న విలువైన ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకొని డబ్బులు దోచుకొని ఎన్నికల్లో ఖర్చుచేస్తున్నారని ఆరోపించారు.

దేశాన్ని దోచుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ : కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

అవకాశం వస్తే దేశాన్ని దోచుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసారని, ఇక్కడ ప్రజలు తన్ని తరిమేస్తారన్న భయంతోనే బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసుకుని దేశాన్ని మారుస్తానని సీఎం కెసిఆర్ దేశంలో తిరుగుతున్నట్లు మాజీ చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలో కెసిఆర్ చెప్పే నీతులన్నీ నిజమనుకుని గతంలో టిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలియజేశారు. ఎప్పుడైతే వాళ్ళు రాష్ట్రాన్ని అబద్దపు మాటలు చెప్పి దోచుకుంటున్నారని తెలిసిందో అప్పటి నుండి తిరుగుబాటు మొదలు పెట్టి పార్టీ నుంచి బయటకు వచ్చి బిజెపిలో చేరినట్లు తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో శేరిలింగంపల్లిలో దాదాపు లక్ష ఓట్ల మెజార్టీతో బిజెపి గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు హరీష్‌రెడ్డి, ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పోరేటర్ కంటెస్టెడ్ అభ్యర్థి ఎస్ఎస్‌డి స్కూల్ యజమాని సురభి రవీందర్, బిజెపి నాయకులు నరసింహాచారి, నర్సింగ్‌యాదవ్, కుమార్‌యాదవ్, కమాలకర్‌రెడ్డి, మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ జిహెచ్ఎంసీలో విలీనం జరిగితేనే అభివృద్ధి

ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి పద్మనాభరెడ్డిని కలిసిన కంటోన్మెంట్ వికాస్ మంచ్ అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం ఏబేలు, సంకి రవీందర్ తదితరులు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే జిహెచ్ఎంసీలో విలీనం అయితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ మాజీ ప్రధాన కార్యదర్శి ఫోరమ్‌ఫర్‌గుడ్ గవర్నెన్స్ పద్మనాభరెడ్డి తెలిపారు. శుక్రవారం కంటోన్మెంట్ వికాస్ మంచ్ అధ్యక్షులు గడ్డం ఏబేలు, ప్రధాన కార్యదర్శి సంకిరవిందర్‌ల ప్రతినిధి బృందం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. కంటోన్మెంట్ సివిల్ ప్రాంతాల విలీనంపై కంటోన్మెంట్ బోర్డు జిహెచ్ఎంసీలో విలీన పరిణామాలపై చర్చించారు.వికాస్ మంచ్ చేపట్టిన పోరాట ఫలితంతోనే కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు ప్రభుగుప్త, మహ్మద్‌పసీ, అంబాల శ్రీనివాస్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురు హర్రాయ్ సాహెబ్‌జీ మహారాజ్ జన్మదినం

కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సిక్కు ప్రముఖులు

చార్మినార్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ సిక్‌చావనీలో శు క్రవారం శ్రీ గురు హర్రాయ్ జాహెబ్ జీ మహరాజ్ 393 జన్మదినం సందర్భంగా సిక్ చావనీ బారంబర్ గురుద్వారాలో రంజిత్ సింగ్ జీయత్రి నివాస్ 20 గదుల నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిక్కుల గురువులైన కాశ్మీర్ సింగ్‌జీ,హరిపాల్ సింగ్ బీదర్,అర్పాల్ సింగ్‌లు విచ్చేశారు.అనంతరం హుడాకాలనీలోని షహీద్ బాబా అల్పర్ సింగ్ జీ అస్తన్ హాల్‌కు భూమి పూజ జరిగింది.4,5 తేదీలలో సిక్ చావనీలో ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయి.ఈ కార్యక్రమంలో సుఖ్‌దేవ్ సింగ్,గురు చరణ్ సింగ్,రవీందర్ సింగ్,సుజిత్ సింగ్ సంతోష్ సింగ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

సౌత్ జోన్ ట్రాఫిక్ ఎసిపిగా కె.శ్రీనివాస్‌రావు

శ్రీనివాస్‌రెడ్డి నుంచి బాధ్యతలు స్వీకరించిన కె.శ్రీనివాస్‌రావు

చార్మినార్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త : సౌత్ జోన్ ట్రాఫిక్ ఎసిపిగా కె.శ్రీనివాస్ రావు బాధ్యతలు స్వీకరిం చారు. ఇప్పటి వరకు సౌత్ జోన్ ట్రాఫిక్ ఎసిపిగా బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాస్‌రెడ్డి ప్రధాన కార్యాలయానికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా సౌత్ జోన్ ట్రాఫిక్ ఎసిపిగా నియమితులైన శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ప్రజల సహకారంతో పాతబస్తీలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించటానికి అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. సౌత్‌జోన్ ట్రాఫిక్ ఎసిపిగా నియమితులైన శ్రీనివాస్‌రావు నల్గొండ డిటిసి నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. కాగా ఎసిపి శ్రీనివాస్‌రావు గతంలో చార్మినార్ ట్రాఫిక్ సిఐగా,ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు.

కాసాని జ్ఞానేశ్వర్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీలు



కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తల్లి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీలు శంభీపూర్‌రాజు, మహేందర్‌రెడ్డి

నిజాంపేట్,ఫిబ్రవరి3 ప్రభాతవార్త: తెలంగాణ టీడీపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తల్లి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన సంఘటన నియోజక వర్గ ప్రజలకు విధితమే. శుక్రవారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్సీ పి. మహేందర్‌రెడ్డి కాసాని జ్ఞానేశ్వర్‌ను తన నివాసానికి వెళ్ళి పరామర్శించి ధైర్యం చెప్పారు. జ్ఞానేశ్వర్‌ను పరామర్శించిన వారిలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కొంపల్లి చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, కార్పొరేటర్లు ఆగం పాండు ముదిరాజ్, విజలక్ష్మీ, చిట్ల దివాకర్, మేకల వెంకటేష్, గాజుల సుజాత, కాసాని సుధాకర్ ముదిరాజ్, బాలాజీ నాయక్, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ సలీం, రంగరాయ ప్రసాద్, చంద్రగిరి సతీష్, భౌరంపేట్ కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రగతి స్కూల్ కరస్పాండెంట్ దయాకర్‌రెడ్డి ఉన్నారు.

రోడ్లపై ఆడుకోవద్దు.. కదిలే బస్సులో నుంచి దూకవద్దు

పాఠశాల చిన్నారులకు ట్రాఫిక్ ఎస్సై అవగాహన

బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ వద్ద చిన్నారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్సై జ్యోతి

బేగంపేట ఫిబ్రవరి 3, ప్రభాతవార్త : చిన్నారులు పాఠశాలలకు వచ్చే బస్సులు కదులు తున్న సమయంలో వాటి నుంచి కిందికి దూకవద్దని,రోడ్లపై ఆడుకోవద్దని, తప్పని సరి సంకేతాలు, సమాచార సంకేతాలను గమనించాలంటూ బేగంపేట ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ సి.హెచ్.జ్యోతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిస్ట్యూట్ లో ఏసీపీ జి.శంకర్‌రాజు ఆదేశాలమేరకు ఎస్సై జ్యోతి, సిబ్బంది రాజేష్,సుమన్‌కుమార్,చక్రధర్,సేఫ్టీ ట్రైనర్ శ్రావణిలతో కల్సి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కల్పించారు.జీబ్రా క్రాసింగ్‌ల వద్ద రోడ్డు దాటాలని వారికి సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి కి చెందిన గీతాంజలి పాఠశాలలకు చెందిన 150మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి సహకరిస్తా : శ్రీగణేష్

5వ వార్డు సంజీవయ్య నగర్‌లో రామాలయాన్ని సందర్శించిన శ్రీగణేష్

అడ్డగుట్ట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 5వ వార్డు సంజీవయ్య నగర్‌లో నూతనంగా నిర్మించనున్న శ్రీ రామాలయం నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తా నని కంటోన్మెంట్‌కు చెందిన ప్రముఖ నేత ఎస్.శ్రీగణేష్ తెలి పారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లి, సంజీవయ్య నగర్ వీకర్ సెక్షన్‌లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్తీలో నూతనంగా నిర్మించబోతున్న రామాల య గుడి స్థలాన్ని ఆయన పర్యవేక్షించారు. ఆలయ నిర్మాణానికి కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు భాస్కర్ రెడ్డి, సంతోష్, నర్సింగ్, కోటేశ్వర్ రావ్, శ్రీనివాస్, ప్రమోద్, రాజు, సంపత్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు, ప్రజా ప్రతినిధులంతా పోలీసు శాఖకు సహకరించాలి

నార్సింగి నూతన ఏసీపీ రమణాగౌడ్‌

శారదకు ధృవపత్రం అందచేస్తున్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా శారద

న్యాల్‌కల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగతా మండలంలోని మిర్జాపూర్(ఎన్) గ్రామానికి చెందిన కొత్తపల్లి శారద భాస్కర్‌రెడ్డికి శుక్రవారం బాధ్యతలు అప్పగించారు. జిల్లా మహిళా కాంగ్రెస్ సమావేశంలో శారదను మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షురాలు కాట సుధారాణి నియామక పాత్రాన్ని అందచేశారు. కొత్తపల్లి శారద మిర్జాపూర్(ఎన్) గ్రామ సర్పంచ్‌గా, మండల జడ్పీటిసి సభ్యురాలిగా ప్రజలకు సేవలందించిన అనుభవం ఉంది. కొత్తపల్లి శారద భర్త కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులుగా పలు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి సేవలు అందించి ఉన్నారు.

మల్గిలో జాతీయ ఉపాధి హామీ పనులు ప్రారంభం

మల్గిలో ఉపాధి హామి పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

న్యాల్‌కల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: మండలంలోని మల్గి గ్రామంలో శుక్రవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో పనులను ప్రారంభించారు. గ్రామంలోని మల్గి మల్లన్న గుట్ట వరకు ఉపాధి హామిలో రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మండల సర్పంచులు ఫోరం ఉపాధ్యక్షులు జెట్‌గొండ మారుతి యాదవ్, ఎంపిటిసి సభ్యులు శివానంద శ్రీపతి, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ అంబిక, గ్రామ నాయకులు బాలాజీ, సునీల్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

కుర్తివాడ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పాపన్నపేట, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: మండల పరిధిలోని కుర్తివాడ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో సఖి కేంద్రం మెదకన ఆధ్వర్యంలో విద్యార్థులకు అత్యవసర సహాయక నెంబర్లపై సఖి నిర్వాహకులు లావణ్య, రమేష్, మహిళా శకితన సిబ్బంది సంతోషిలు అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు, అక్రమ రవాణా, పనిచేసే చోట లైంగిక వేదింపులు, స్త్రీలపై జరుగుతున్న హింసలను ఎలా ఎదుర్కోవాలి, అరికట్టాలి అనే విషయాలపై వివరించారు. అత్యవసర సమయాల్లో ఉమెన్ హెల్ప్‌లైన్ 181, వయోవృద్ధుల హెల్ప్‌లైన్ 14567, పిల్లల సమస్యలకు సంబంధించి 1098, వికలాంగుల సమస్యలకు సంబంధించి 1800-572-8980లకు కాల్ చేస్తే సమస్యలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజాగౌడ్, ఉపాధ్యాయులు శివలింగం, శ్యామ్, లోక్యా, నాగభూషణం, నరేందర్, వెంకటేశం, భూలిబాయి, స్వరూప రాణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సలహా కేంద్రం ప్రారంభం

గురుకుల గిరిజన రెసిడెన్షియల్ న్యాయ కళాశాలలో ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఉస్మాని యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ లా ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్

సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: సమాజంలో న్యాయవిద్య ఉన్నతమైనది, ఎంతో ప్రాధాన్యత ఉన్నదని ఉస్మాని యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ లా ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని తెలంగాణ గురుకుల గిరిజన రెసిడెన్షియల్ న్యాయ కళాశాలలో ఉచిత న్యాయ సలహా కేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో న్యాయ విద్య ఎంతో ఉన్నతమైనదని, న్యాయ విద్యార్థులకు అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. వాటన్నింటిని అందిపుచ్చుకొని ఉన్నతస్థానాలను అదిరోహించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. అనంతరం సంగారెడ్డి సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ మాట్లాడుతూ న్యాయ విద్యార్థులు విద్యార్థి దశ నుండే కోర్టులను సందర్శించి అక్కడ జరిగే వాదోపవాదాలను, కోర్టు ప్రక్రియలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, తద్వారా న్యాయ పరిశీలన, పరిజ్ఞనం పెరుగుతుందని సూచించారు. ఉస్మానియ యూనివర్సిటీ అసోషియేట్ ప్రొఫెసర్ డా ఎన్ రామ్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు న్యాయ పరిశీలనకు, సెమినార్లకు హాజరు కావాలన్నారు. దేశంతో పాటు అంతర్జాతీయ న్యాయ పరమైన అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్య అతిథులు ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ నాయక్, వైస్ ప్రిన్సిపల్ రూత్ కమలినీ, అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

పటాన్‌చెరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: జిన్నారం మండలం అండూర్ గ్రామానికి చెందిన చాకలిలక్ష్మణ్ కుటుంబ జీవనోపాధి కోసం ఆటో నడుపుతానని దానికి సహాయం చేయమని అడగాగ తెలంగాణ మాల మాహానాడు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీరుడివీరాస్వామి పదివేల రూపాయల చెక్కును ఆర్థిక సహాయంగా చెక్‌ను అందించారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న తెలంగాణ మాల మాహానాడు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీరుడివీరాస్వామి

అవసరమయ్యే వారికే రీడింగ్ గ్లాస్‌లు అందించండి

మంత్రి తన్నీరు హరీష్‌రావు

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

అవసరయ్యే ప్రతీ ఒక్కరికి వెంటనే రీడింగ్ గ్లాస్‌లు పంపిణీ చేయాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజున సిద్దిపేలోని 43వ వార్డు బాలికల ఫైస్కూల్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా పరీక్షలకు వచ్చిన ప్రజలతో మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఎలా ఉందని ఆరాతీశారు. అనంతరం పరీక్షలకు వచ్చిన వారి సంఖ్య,వివరాలు, ఎంత మందికి అద్దాలు పంపిణీ చేశారని అడిగి తెలుసుకున్నారు.అవసరమయ్యే ప్రతీ వారికి వెంటనే రీడింగ్ అద్దాలు పంపిణీ చేయాలన్నారు.పరీక్షలకు వచ్చే వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్,మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి,జిల్లా వైద్యాధికారి కాశీనాథ్,సుడా చైర్మెన్ సురేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిందర్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పనులపై మంత్రి సమీక్ష సమావేశం

సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు వెంటనే పూర్తి చేయాలని మంత్రి హరీష్‌రావు అధికారులను ఆదేశించారు.శుక్రవారం రోజున సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలసి

కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించిన మంత్రి హరీష్‌రావు

సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రవిందర్‌రెడ్డి,ఎమ్మెల్సి ఫారుక్ హుస్సేన్,సుడా చైర్మెన్ రవిందర్‌రెడ్డి,రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు రాధాకృష్ణశర్మతో పాటు ఆర్ అండ్ బిఈఈ సుదర్శన్‌రెడ్డి,సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

న్యాల్‌కల్ జడ్పీహెచ్ఎస్‌లో మాక్ అసెంబ్లీ

న్యాల్‌కల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: మండల కేంద్రమైన న్యాల్‌కల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 9వ తరగతి విద్యార్థులు మాక్ అసెంబ్లి కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్ర గవర్నర్‌గా నవనాథ్, ముఖ్యమంత్రిగా ఎం వైష్ణవి, స్పీకర్‌గా నందిని, మంత్రులు, శాసన సభ్యులుగా విద్యార్థులు పాత్రలు పోషించారు. హైద్రాబాద్‌లోని శాసన సభను తలపిం చేలా విద్యార్థులు తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వహించారని ముఖ్య అతిథులు, పాఠశాల బాధ్యులు పేర్కొన్నారు. మాస్ అసెంబ్లిలో ప్రతిభ చాటిన విద్యా ర్థులకు బిఆర్ఎస్ నాయకులు భాస్కర్ మొదటి బహుమతిగా 2వేలు, రెండవ బహుమతిగా 15వందలు, మూడవ బహుమతిగా 1వేయి రూపాయలను అందించిన విద్యార్థులను ప్రోత్సాహించారు. కార్యక్రమంలో ఎంఇఓ మారుతి రాథోడ్, పాఠశాల చైర్మన్ బస్వరాజ్, మాజీ సర్పంచ్ పడకంటి శ్రీనివాస్, నాయకులు మఠం శివస్వామి, ఇసాంపటేల్, మల్గి సర్పంచ్ మారుతి, నాయకులు శ్రీశైలం, ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సచ్చిదానందరెడ్డి, ఉపాధ్యాయు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండలానికి చేరుకున్న పాత పంటల జాతర

రేజింతల్‌కు చేరుకున్న పాత పంటల జాతర

న్యాల్‌కల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: జహీరాబాద్‌లోని డక్కన్ డెవలప్‌మెంట్ వారు నిర్వహిస్తున్న పాత పంటల జాతర శుక్రవారం మండలానికి చేరుకుంది. మండలంలోని రేజింతల్ గ్రామానికి అందంగా అలంకరించిన ఎడ్ల బండ్లను డిడిఎస్ బాధ్యులు, రైతులు ఆటలు పాడుతూ పాటలు పాడుతూ జాతరను గ్రామానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన జాతర ఉత్సవాలను గ్రామస్థులు ఆసక్తిగా తిలకించారు. పాత పంటల ప్రాముఖ్యతపై రైతులకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుత్బోద్దిన్, డిడిఎస్ సూపర్‌వైజర్ విజయ లక్ష్మి, మంజుల, నర్సమ్మ, పూలమ్మ, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపిలో భారీ సంఖ్యలో చేరికలు

శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో బిజెపిలోకి చేరిన యువకులు, మహిళలు

సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: దేశ ప్రధాని నరేంద్ర మోడి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రకు ఆకర్షితులై వారి మాటాలకు యువత ఏకతాటిగా బిజెపి వైపు మొగ్గు చూపారు. శుక్రవారం నాడు బిజెపి సీనియర్ నాయకుడు శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో 300 మంది యువకులు, 100 మంది మహిళలు పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పాలన అంతం కావాలంటే యువత ఏకతాటిగా నిలబడి బిజెపిలో పాలుపంచుకోవాలని, అంతే కాకుండా ప్రతి ఒక్కరు బిజెపిని గెలిపించాలని అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతం కోసం తన వంతు సహకారం ఉంటుందన్నారు. అంతేకాకుండా బిజెపి పార్టీ అన్ని కులాలకు సంబంధించి ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీలో యువత చేరడంతో బిజెపి పార్టీ బలం పెంచుకుందని వచ్చే ఎన్నికల్లో ఈ బలంతో విజయదుందుభి మోగిస్తామని అన్నారు. జిల్లా అధ్యక్షులు నరేందర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం యువత ముందుండాలని ప్రతి ఒక్క యువత బిజెపి వైపు చూస్తున్నారని పార్టీ బలోపేత కోసం యువత ముందుండాలన్నారు. ప్రతి ఒక్కరు పార్టీకోసం కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ పాలక్ మోహన్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు, కో-కన్వీనర్ సత్యనారాయణ, పార్లమెంట్ కో-కన్వీనర్ కొవ్వూరి సంగమేశ్వర్, జగిత్యాల జిల్లా ఇంఛార్జ్ చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు కొండాపురం జగన్, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంత్‌రెడనఇడ, మాజీ మున్సిపల్ చైర్మన్ తోట చంద్రశేఖర్, సంగారెడ్డి టౌన్ అధ్యక్షులు రవిశంకర్, కొండాపురం మండల అధ్యక్షులు ఆకుల సాయికుమార్, కంది మండల అధ్యక్షులు నల్ల నర్సింహారెడ్డి, సదాశివపేట మండల అధ్యక్షులు అంబాదాస్, టౌన్ అధ్యక్షులు శ్రీనివాస్, సంగారెడ్డి మండల అధ్యక్షులు పాపయ్య, బిజెపి నాయకులు సార కృష్ణ, కృష్ణ గౌడ్, శ్రీశైలం, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ అధ్యక్షులకు నియామక పత్రాలు అందచేస్తున్న జిల్లా అధ్యక్షురాలు

నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా అరుణ

జహీరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మొగుడంపల్లి మండలం ధనసిరి గ్రామానికి చెందిన అరుణ మల్లికార్జునరెడ్డిని నియమించారు. నియోజకవర్గ అధ్యక్షురాలితో పాటు జహీరాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మాజీ కౌన్సిలర్ తాహీరా బేగం, జహీరాబాద్ మండల అధ్యక్షురాలిగా అల్గోల్ గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ జ్యోతి మోహన్, కోహీర్ మండల అధ్యక్షురాలిగా ఎంపిపి అధ్యక్షులు మాధవి, ఝరాసంగం మండల అధ్యక్షురాలిగా శకుంతల, న్యాల్‌కల్ మండల అధ్యక్షురాలిగా మిర్జాపూర్(ఎన్) గ్రామానికి చెందిన కొత్తపల్లి శారద భాస్కర్‌రెడ్డి, మొగుడంపల్లి మండల అధ్యక్షురాలిగా మేరుని బాయిలను నియమిస్తూ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుదారాణి శుక్రవారం నియామక పత్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

రేపు శ్రీ సిద్దేశ్వర స్వామికి పట్టాభిషేకం

-దత్తగిరి ఆశ్రమం ముస్తాబు

సర్వాంగ సుందరంగా తయారయిన దత్తగిరి ఆశ్రమం దృశ్యం

ఝరాసంగం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: జిల్లాలోనే ఆద్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమం పట్టాభిషేకం కొరకు ముస్తాబు అయింది. ఆశ్రమ భావి పీఠాధిపతిగా కొనసాగుతున్న డాక్టర్ సిద్దేశ్వర స్వామికి ఆశ్రమ బాధ్యతలు అప్పగిస్తూ ఆదివారం బాధ్యతలు అప్పగించనున్నారు. ఆశ్రమ పీఠాధిపతిగా కొనసాగిన శ్రీశ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ ఆధ్వర్యంలో గురు పట్టాభిషేకం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఈ పాటికే ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆశ్రమ ట్రస్టు చైర్మన్ అల్లాడి వీరేశం పేర్కొన్నారు. ఈ నెల 5వ తారీఖున శ్రీ సిద్దేశ్వర స్వామికి బాధ్యతలు అప్పగిస్తున్న సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి భారత దేశంలోని ఆయా రాష్ట్రాలోని పీఠాధిపతులు, జగద్గురువులు,న యోగులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఆశ్రమంలో శత జయంతి ఉత్సవాలు సైతం కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ఆశ్రమంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు.

లక్ష్యాన్ని చేరుకునేలా పని చేయాలి

-కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా వ్యాప్తంగా ఆయిల్‌ఫాం మొక్కల తప్పనిసరిగా ఈ సంవత్సర లక్ష్యాన్ని చేరుకునేలా అధికారులు పని చేయాలని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం రోజున జిల్లా సమీకృత కార్యాలయంలో ఆయిల్‌ఫాం సాగుపై వ్యవసాయశాఖ,ఉద్యానవనశాఖ అధికారులు,మండల ఏవోలు,ఎడివోలు, ఎఈవోలతో జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్‌తో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి శివప్రసాద్,ఉద్యానవన శాఖ అధికారి రామలక్ష్మి,ఆయిల్‌ఫెడ్ మేనేజర్ సుధాకర్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

సిద్దిపేట అర్బన్ మండలంలోని ఎన్సాన్‌పల్లి గ్రామ శివారులో నిర్మిస్తున్న 1000 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను శుక్రవారం కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ సందర్శించి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులకు తప్పని సరిగా కావాల్సిన పలు సూచనలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమానాలు పాటిస్తూ నిర్ణిత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్,అసిస్టెంట్ కలెక్టర్ పైజాన్ ఆహ్మద్,టిఎస్ఎంఎస్ఐడిసి డిఈ విశ్వప్రసాద్,ఈఈ శ్రీనివాస్,మెడికల్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

చిద్రుప్ప రైతు వేదికలో రైతులకు అవగాహన

కంది, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: మండలంలోని చిద్రుప్ప రైతు వేదికలో వ్యవసాయ అధికారులు రైతులకు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రైతులు పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. పంటలకు సోకుతున్న తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పిచికారి చేసే మందుల వివరాలను వివరించారు.

తెగుళ్లను నివారిద్దాం-దిగుబడులు పెంచుకుందాం

-రైతులకు ఏడిఎ బిక్షపతి సూచన

పంటను పరిశీలిస్తున్న ఏడిఎ బిక్షపతి దృశ్యం

న్యాల్‌కల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: రైతులు సాగు చేసుకుంటున్న పంటలకు సోకుతున్న తెగళ్ల నివారణకు చర్యలు తీసుకుని పంటల దిగుబడులు పెంచుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జహీరాబాద్ వ్యవసాయ సహాయ సంచాలకులు బిక్షపతి రైతులకు అవగాహన కల్పించారు. శుక్రవారం మండలంలోని చాల్కి గ్రామంలో రైతులు సాగు చేసుకుంటున్న జొన్న, శనగ పంటలను పరిశీలించారు. ఆయా పంటలకు సోకిన తెగుళ్ల నివారణకు పాటించాల్సిన జాగ్రత్తలు, వినియోగించాల్సిన మందుల వివరాలను వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మమంత, ఆత్మ బిటియం చరణ్, ఆత్మ కమిటి డైరెక్టర్ అనీల్, రైతులు చంద్రశేఖర్, విశ్వనాథం, స్వామి, తుకారాం, జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ఆందోళనకు తలొగ్గిన యాజమాన్యం

మాట్లాడుతున్న కార్మిక సంఘం అధ్యక్షులు రాములు

జహీరాబాద్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలోని ట్రైడెంట్ చక్కర కర్మాగారం ముందు కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం చేసిన ఆందోళనకు కర్మాగార యాజమాన్యం దిగివచ్చింది. కార్మికుల డిమాండ్లను పరిష్కరిస్తామని యాజమాన్యం పకటించడంతో కార్మికులు తమ ఆందోళనకు స్వస్తి పలికారు. కార్మికులకు చెల్లించాల్సిన 2 కోట్ల రూపాయలను చెల్లించేందుకు రాత పూర్వక హామి చేయడంతో కార్మికులు తమ ఆందోళనను విరమించుకున్నారు.

తమ బకాయిలు కొరకు గత 4 రోజులుగా కార్మికులు చేసిన ఆందోళన ఫలించడంతో కార్మిక సంఘం అధ్యక్షులు యంజి రాములు సంతోషం వ్యక్తం చేస్తూ ఇది కార్మికుల విజయమని పేర్కొన్నారు. కార్మికులకు రావాల్సిన 36 నెలల పిఎఫ్, ఎల్ఐసి బకాయిలు చెల్లించేందుకు యాజమాన్యం రాత పూర్వకంగా హామి చేసిందని గుర్తు చేశారు.

రసవత్తరంగా సంగారెడ్డి మున్సిపల్ రాజకీయం

సంగారెడ్డి మున్సిపాలిటి ఫిబ్రవరి 3,ప్రభాతవార్త: సంగారెడ్డి మున్సిపాలిటిలో రాజకీయం రసవత్తరంగా మారింది. మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి, వైస్‌చైర్‌పర్సన్ శంకరి లతాలపై సొంతవార్డీ కౌన్సిలర్లే ఆవిశ్వాస తీర్మానం పెట్టడానికి సిద్ధపడి, సంతకాలతో కూడిన వినతి పత్రంను శుక్రవారం కలెక్టరేట్ ఏఓకు అందజేయడంతో, ఇప్పటి వరకు, రహస్యంగా సాగిన రాజకీయం, ఇప్పుడు ప్రత్యక్షంగా ముందుకు వచ్చింది.ఇకనుండి ఏవరు ఏటవైపు అనేది స్పష్టం కావడంతో సొంతపార్టీలోనే కౌన్సిలర్లు రెండు వర్గాలుగా విడిపోయినట్లైంది. ఆవిశ్వాస తీర్మానంపై సమావేశం ఏర్పాటు చేసి, ఆవిశ్వాస తీర్మానం ఒక కొలిక్కి వచ్చే వరకు రాజకీయాలు వాడి, వేడిగా మారే ఆవకాశం ఉంది.. ఆవిశ్వాస తీర్మానం నెగ్గేవరకు కౌన్సిలర్ల పాత్ర కీలకంగా ఉండటంతో, ఇప్పుడు ఉన్న, వాతవరణం చివరి వరకు ఉండాల్సి రావడంతో, బుజ్జగిప్పులు,సంప్రదింపులు పెరిగే ఆవకాశం ఉంది. అవసరమైనతే ప్రత్యేక క్యాంపులు కూడ నిర్వహించే ఆవకాశం ఉంది. ఒకపార్టీలోని రెండు వర్గాలు ఏవరి లక్ష్యం కొరకు వారు, ప్రయాత్నాలు చేస్తుండటంతో, పార్టీ ఆదిష్టానం నిర్ణయం కీలకం కానుంది. పార్టీ అనుసరించే వ్యూహంపైనే, చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్‌ల రాజకీయ భవిష్యత్తు ఆధారపడి ఉంది. పార్టీ ఆదిష్టానం నిర్ణయం ఏలా ఉంటుందో, చివరి వరకు రాజకీయం ఎన్ని మలుపులు తిరుగుతుందో వేచిచుడాల్సి ఉంది.ఏది ఏమైనా సంగారెడ్డిపట్టణ ప్రజలకు మరోసారి మున్సిపల్ రసవత్తర రాజకీయంపై ప్రత్యేక దృష్ట పారించే ఆవకాశం కల్పించినట్లైంది.

కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

డాక్టర్ రమేష్ నాయక్

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రమేష్ నాయక్

కొల్చారం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త: కంటి వెలుగు శిబిరానలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాని కొల్చారం ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ రమేష్ నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు కొల్చారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు నిర్వహించుకోని, అంధత్వాన్ని నివారించడానికి ప్రభుత్వం ఉచి తంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. కంటి పరీక్షలు నిర్వహించుకున్నవారికి కంటి అద్దాలను పంపిణీ చేయడం జరుగుందన్నారు. కంటి చూపు మందగించినవారికి కంటి చికిత్సలు కూడా ఉచితంగా నిర్వహిస్తామని డాక్టర్ రమేష్ నాయక్ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ సువర్ణరమేష్ నాయక్, కంటి వెలుగు వైద్యాధికారులు, సిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

స్టూడెంట్స్ చాంఫియన్‌షిప్ విజేతలు వీరే

ఎయిర్ బైపాస్ రోడ్డులో ఉన్న ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించిన స్టూడెంట్ చాంఫియన్‌షిప్ విజేతలను వెల్లడించింది. ఈ సందర్భంగా విచ్చేసిన లీడ్ కో ఫౌండర్ సీఈఓ సుమీత్ మెహతా మాట్లాడుతూ అ తిపెద్ద స్కూల్ ఎడ్‌టెక్ కంపెనీ లీడ్ తమ లీడ్ చాంఫియన్‌షిప్ విజేతలను వెల్లడించాన్ని చాలా సంతోషంగా ఉందని, లీడ్ పవర్డ్ స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేకమైన జాతీయ స్థాయి వేదుక ఇది.